**విలేకరులు కావలెను**
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

# విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

**టీవీ రిపోర్టర్లు కావలెను**
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 15-10-2025 | సంపుటి : 11 | సంచిక : 243 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

**ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్**

**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**



న్యూఢిల్లీ,అక్టోబర్14:ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

## పవన్ కల్యాణ్ చొరవ..
## అపరిష్కృత సమస్య పరిష్కారం



అమరావతి, అక్టోబరు14: కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. అయితే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు.

# కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

ఛండీగఢ్, అక్టోబర్ 14: హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏండీగా ఓం ప్రకాశ్ సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే.ఆయన.. తన



సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది.మరో వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఈ ఆత్మహత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని.. అలాగే పూరన్ కుమార్ మరణించే ముందు పేర్కొన్న ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది. ఆ క్రమంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ సైతం హర్యానాలోనఈ కుటుంబం మంగళవారం పరామర్శించనున్నారు.పూరన్ కుమార్ భార్య అమ్నేతి కుమార్.. అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్ సమయంలో.. హర్యానా ముఖ్యమంత్రి నయిబ్ సింగ్ సైనీ సారథ్యంలోని ఉన్నతాధికారి బృందం విదేశాల్లో పర్యటిస్తుంది. పూరన్ కుమార్ తెలుగు రాష్ట్రానికి చెందిన వారు.

# విశాఖలో గూగుల్ సెంటర్

**వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం**

**సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు**




న్యూఢిల్లీ,అక్టోబర్14: విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది.

## ఐపీఎస్ అధికారి ఆత్మహత్యపై నిష్పాక్షిక విచారణ జరపాలి.. రాహుల్ డిమాండ్



చండీగఢ్: హరియాణా సీనియర్ ఐపీఎస్ అధికారి వై పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసారు. పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను రాహుల్ గాంధీ మంగళవారంనాడిక్కడ కలుసుకుని వారిని ఓదార్చారు. పూరన్ కుమార్ తన నివాసంలో తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనమైంది. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి.పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను కలుసుకున్న అనంతరం మీడియాతో రాహుల్ మాట్లాడుతూ, ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులు ఎంత విజయం సాధించినా అణిచివేత తప్పదనే తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేస్తుందని అన్నారు. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్‌కు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ

ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. రాష్ట్రపతి ఆమోదం మేరకు తాజాగా బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత తాజాగా ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు.ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. కొలీజియం సిఫారసు మేరకు బదిలీకి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.



## ఉపరితల ఆవర్తనం ఎఫెక్ట్.. పిడుగులతో కూడిన భారీ వర్షాలు

అమరావతి, అక్టోబరు14: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి సగటున 0.9కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని వెల్లడించారు. దీనితో పాటుగా నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న దక్షిణ తమిళనాడు తీరం మీదుగా మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని చెప్పుకొచ్చారు.వీటి ప్రభావంతో మంగళవారం(14-10-2025) ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. అల్లూరి, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు పేర్కొన్నారు.అలాగే, బుధవారం (15-10-25) ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.



# సంపాదకీయం


బుధవారం 15-10-2025

## పాకిస్తాన్ 4 ముక్కలేనా...

అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, "పక్కలో బల్లెం"లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి.కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ఎఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్గానిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.అఫ్గానిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి.సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు.పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ఃఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ఃఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ఃఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది ఆఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి.

## ముంచుకొస్తున్న మరో మహమ్మారి

టోక్యో, అక్టోబరు 14, కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు.



జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా ఊ3ఔ2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎన్నికలు జరిగితే...ఎవ్వరికి ఛాన్స్...

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణలో కాంగ్రెస్ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి 22 నెలలు అయింది. అయితే గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే.. కాంగ్రెస్ పాలనలో కొత్తదనం కనిపించడం లేదు. హామీలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కూడా అధికార కాంగ్రెస్ భయపడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తోంది. గెలిచి కాంగ్రెస్‌పై వ్యతిరేకత లేదని నిరూపించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది . తమ ఖాతాలో వేసుకోవాలని కమలనాథులు పావులు కదుపుతున్నా రు. ఈ క్రమంలో తెలంగాణ, ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజల నాడి భిన్నందగా ఉంది,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రజాభిప్రాయం ప్రకారం తెలంగాణలో ఇప్పుడే ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ సుమారు 85 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంచనాలు ముఖ్యంగా పట్టణాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తున్న మూడ్‌ను ప్రతిబింబిస్తున్నాయి.జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్య ప్రాంతాల్లోని ఓటర్లు స్పష్టంగా చెబుతున్నది "కేసీఆర్ పాలనలో కనిపించిన అభివృద్ధి స్థాయిలను ప్రస్తుత ప్రభుత్వం చేరుకోలేకపోతోంది." రోడ్ల విస్తరణ, కాలువ వ్యవస్థ, స్మార్ట్‌లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పని దిశలో స్థానికంగా మాగంటి గోపీనాథ్ పేరు వినిపిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం వల్ల ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌పై నిరుత్సాహం పెరుగుతోందని పౌరులు పేర్కొంటున్నారు.ప్రజల అభిప్రాయాల ప్రకారం కేసీఆర్ పాలన పద్ధతి స్థిరత్వం, ప్రణాళికాబద్ధతకు కేరాఫ్‌గా ఉండగా, రేవంత్ వైఖరి ఎక్కువగా ప్రతిస్పందనాత్మకంగా, ప్రచారాధారితమైందని భావిస్తున్నారు. పథకాల నిరంతరత, బహుళ కార్యక్రమాల రూపకల్పన, శక్తివంతమైన బ్యూరోక్రసీ నియంత్రణ వంటి అంశాలలో కేసీఆర్ రికార్డు గుర్తు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వంపై ఆశలు ఉన్నప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.2023లో కేసీఆర్ ఇచ్చిన హామీలను మించి అమలుచేస్తామని పార్టీ వర్గాలు ప్రకటించడం గ్రామీణ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు ఇంకా గుర్తుండే స్థాయిలో ఉన్నాయి. ఇక కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పాలను మించి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్‌ను విశ్వసించారు. హైదరాబాద్‌లో "వాగ్దానాలు కంటే వాస్తవ పనులు ముఖ్య" అన్న భావన బలంగా వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ అసెంబ్లీ కేంద్రం, పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన కృషితో ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. మాగంటి గోపీనాథ్ రాజకీయ మైదానంలో పునరుద్ధరణకు ప్రజల విశ్వాసం ఒక బలమైన సంకేతమని స్థానిక విశ్లేషకులు గుర్తిస్తున్నారు. అదే సమయంలో, రేవంత్ రెడ్డి ప్రాధాన్యం గల నిర్ణయాలు హైదరాబాద్ మధ్యతరగతి వర్గంపై ప్రభావం చూపలేదని భావిస్తారు.ప్రస్తుత సామాజిక?రాజకీయ పరిస్థితులు చూస్తే, పట్టణ?గ్రామీణ రెండు స్థాయిల్లో కూడా కేసీఆర్ నాయకత్వంపై ఒక నోస్టాల్జియా కొనసాగుతున్నట్టు కనిపిస్తోంది. రాబోయే నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అంచనాలను అనుసరించి పనిచేయగల సామర్థ్యం ఉంటేనే ఆ ప్రభావాన్ని తగ్గించగలదని నిపుణుల అంచనా.

## గేమ్ ఛేంజర్ గా విజయ్...

చెన్నై, అక్టోబరు 14, తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి తమిళ సుప్రసిద్ధ నటుడు తమిళనాడు రాజకీయాలను శాసించే పరిస్థితి కనిపిస్తోంది. ఆయన ఏర్పాటు చేసిన టీవీకే కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మధురై నుంచి మొదలు పెడితే చెన్నై వరకు ఆయన నిర్వహించిన సభలకు భారీగా జనం వచ్చారు. దీంతో అక్కడ అధికార పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీనికి తోడు వారంతా కూడా విజయ్ పార్టీ మీద విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఇది ఇలా ఉండగానే కరూర్ ఘటన జరిగింది. దీంతో విజయ్ మీద అధికార పార్టీ విమర్శలు చేయడం మొదలుపెట్టింది. రాజకీయంగా తొక్కే ప్రయత్నాన్ని విజయవంతంగా చేసింది.ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజయ్.. తనమీద జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. కరూర్ ఘటనలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ ఇబ్బంది పెడుతున్నారని.. పార్టీని అనవసరంగా విమర్శిస్తున్నారని అతడేకంగా సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. దీంతో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.. కరూర్ ఘటనపై తమిళనాడు ప్రభుత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని తప్పు పట్టింది. ఇదంతా కూడా రాజకీయ కక్షతో చేస్తున్నారని ప్రశ్నించింది. కరూర్ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కేంద్ర దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. అంతేకాదు ఈ వ్యవహారం మొత్తాన్ని కూడా సిబిఐ మాత్రమే చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీవీకే పార్టీ అధినేత విజయ్ కి కాస్త ఉపశమనం లభించింది.గత నెల 27న కరూర్ ప్రాంతంలో తమిళ వెట్రి కట్చి అధినేత విజయ్ కరూర్ ప్రాంతంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్ కు భారీగా జనం వచ్చారు. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోయిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. తమిళనాడు అధికారులు దర్యాప్తు చేయడం పట్ల విజయ్, ఇతర నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ అంజరియా తో కూడిన ధర్మసనం తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. విజయ్ కోరినట్టుగానే సిబిఐతో ఈ కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన ఆధారాలను సిబిఐ కి అప్పగించాలని పేర్కొంది.. ఈ ఘటనలో నిజాలను వెలికి తీసి.. ప్రజల ముందు ఉంచాలని.. సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.సుప్రీంకోర్టు దాకా ఈ కేసును తీసుకువెళ్లడంలో టీ వీ కే కార్యదర్శి బుస్సి ఆనంద్ కీలక పాత్ర పోషించారు. ఆయన విజయ్ కి నమ్మినబంటు లాగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమవుతున్నారు. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో.. రాజకీయ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంతటి కష్టకాలంలో విజయ్ అంతటి ధైర్యంతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఆనంద్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు టీవీ కేకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడుతుందని.. డీఎంకే పార్టీ చేసిన దారుణం వెలుగులోకి వస్తుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## నోబెల్ వారికే ఎందుకొస్తాయి...


న్యూఢిల్లీ, అక్టోబరు 14,ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు నోబెల్ బహుమతి. మానవాళికి అత్యుత్తమ సేవా అందించిన వ్యక్తులకు, సంస్థలకు ఈ నోబెల్ బహుమతిని అందిస్తారు. చేయడానికి చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త, పారిశ్రామికవేత్త అయిన ఆల్ఫ్రేడ్ బెర్నడ్ నోబెల్ 1867లో డైనమైట్ ను కనుగొన్నారు. దీని ద్వారా ఆయన అత్యధికంగా డబ్బులు సంపాదించారు. అయితే ఆయన కనుగొన్నది డైనమైట్ దేనినైనా విధ్వంసం చేస్తుంది. తాను కనుగొన్నది విధ్వంసం చేసేది అని బాధపడ్డాడు. నీతో 1896లో ఆయన మరణించే ముందు తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని ఓ ట్రస్ట్ కు రిజర్వ్ చేశాడు. ఈ డబ్బు పై వచ్చే వడ్డీతో మానవాళికి ప్రయోజనకరమైన కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని తన వీలునామాలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1900వ సంవత్సరంలో నోబెల్ పేరు మీద ఫౌండేషన్ స్థాపించారు.1901 లో మొదటిసారి నోబెల్ బహుమతిని ప్రదానం చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కువ శాతం యూదులకు మాత్రమే నోబెల్ శాంతి బహుమతులు వస్తున్నాయి? అలా ఎందుకు?నోబెల్ బహుమతి చరిత్రను పరిశీలిస్తే సుమారు 22 శాతం వరకు యూదులకే వచ్చింది. ప్రపంచ జనాభాలో యూదుల శాతం 0.2 శాతం మాత్రమే. కానీ వారి నిష్పత్తి కంటే 100 రెట్లు ఎక్కువగా బహుమతులు గెలుచుకోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. యూదుల్లో విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. చిన్నప్పటి నుంచే చదవడం, రాయడం వంటివి నేర్చుకుంటారు. మిగతా వారి కంటే వీరిలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచంలో యూదులు ఏదైనా అధ్యయనం చేస్తే అది పక్కాగా ఉంటుంది. ప్రతి విషయాన్ని వారు గుడ్డిగా నమ్మరు. దానిపై పరిశోధనలు చేసి అసలు విషయం తెలుసుకుంటారు. విమర్శనాత్మకంగా ఆలోచన చేసి సరికొత్త ఆవిష్కరణలకు ప్రయత్నిస్తారు.సమాజంలో యూదుల బహిష్కరణ ఎక్కువగా ఉంటుంది. 2000 సంవత్సరాలుగా వీరు ప్రపంచవ్యాప్తంగా చెల్లా చెదురయ్యారు. ఇలా ఎక్కువగా వివక్షకు గురి కావడంతో కసి పెంచుకొని అనుకున్నది సాధించేలా ముందుకు వెళ్తారు. యూదులకు ఒకచోట ఉండడం అసలు ఇష్టం ఉండదు. సాంప్రదాయ వృత్తులకు వీరు దూరంగా ఉండి ఎక్కువగా జ్ఞానం పైనే దృష్టి పెడతారు. వీరిని ఎంతమంది విమర్శించినా.. వారి జీవనశైలిని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకున్నారు. జీవనోపాధి ఎక్కడ ఉంటే అక్కడికి తరలి వెళ్తారు. యూదుల కుటుంబాల్లో తల్లిదండ్రులు విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఎలాంటి వైఫల్యాలు ఎదురైనా.. వాటిని కట్టుకొని ముందుకు వెళ్లేలా చిన్నప్పటి నుంచే శిక్షణ ఇస్తారు. విజయం ఎలా సాధించాలో పలు రకాలుగా వారికి నేర్పుతూ ఉంటారు.యూదుల గురించి ఒకరి ద్వారా ఒకరు తెలుసుకున్న తర్వాత తమ మనుగడను కాపాడుకోవాలని ఎన్నో రకాలుగా పోరాటాలు చేస్తూ ఉంటారు. వీరిలో అత్యంత ప్రతిభావంతులు అయి ఉండడం వల్ల పరిశోధన రంగంలో విజయవంతం కావడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగా యూదులు విజయం కోసం ఎక్కువగా శ్రమించి ప్రపంచంలో ప్రత్యేకంగా నిలుస్తారు. అందుకే వారికి ఎక్కువగా నోబెల్ బహుమతులు వస్తుంటాయి.

## రోడ్లు బాగుపడేదప్పుడు

నిజామాబాద్, అక్టోబరు 14,మండలంలోని రహదారులు గుంతల మాయంగా మారడంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పదర ప్రధాన రహదారితోపాటు మద్దిమడుగు వరకు ఎక్కడ పడితే అక్కడ గుంతలు పడి యమ లోకానికి ద్వారాలుగా ఉన్నాయి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా రహదారుల మరమ్మత్తు పనులపై పట్టించుకోలేకపోవడం దురదృష్టకరం..నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మండల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఈ రహదారుల గుండానే ప్రయాణం చేస్తున్నా కనీసం పట్టించుకోకపోవడం గమనార్హం. కోతులు పడిన ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి తీవ్రంగా గాయపడిన సంఘటనలు అనేకం. వర్షపు నీరు నిలిచి ఉండడంతో గోతులు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పరిస్థితి.గత ప్రభుత్వ మాజీ ఎమ్మెల్యే ఎన్నోసార్లు హామీలు ఇచ్చి ఏ రోడ్డు కూడా మరమ్మతులు చేయలేకపోయారనే విమర్శలు ఉన్నాయి. పదర నుండి మద్దిమడుగు వరకు డబల్ రోడ్డు వేయాలని ప్రయాణికులు, గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, అధికారులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు. కొంతకాలంగా గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులు బిటిగా మార్చకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తిగా మట్టి రోడ్లు కావడం అధిక వర్షాలు కురుస్తుండడంతో దారులన్నీ దెబ్బతిని రాకపోకలకు వీల్లేని విధంగా మారాయి. అదే మార్గాల్లో భారీ వాహనాలు సైతం వెళ్తుండడంతో నిత్యం వ్యవసాయ పొలాలకు వెళ్లే రైతులు ప్రమాదాల బారిన పడుతున్నారు.అధిక మంది పాడి రైతులు ఉదయం సాయంత్రం రాకపోకలు చేస్తుండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలతో పాటు నియోజకవర్గ సరిహద్దు గ్రామాల పరిస్థితి అధ్వానంగా మారింది. నియోజకవర్గ ఎమ్మెల్యే స్పందించకపోవడంతో ఎన్నో ఏళ్లుగా మట్టి దారిలో దర్శనమిస్తున్నాయి. నిత్యం గతుకుల రోడ్లపైనే వాహనదారులు రాకపోకలు చేస్తున్నారు. అధికారులు ప్రజా ప్రతి నిధులు స్పందించి గ్రామీణ ప్రాంతాల్లోని మట్టి దారులను బీటీ దారుల మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



# భారతదేశ మిస్సైల్ మ్యాన్ మన అబ్దుల్ కలాం



## -నేడు ఆయన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఈయన పూర్తి పేరు.. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలామ్. ఈయన 1931, అక్టోబర్ 15వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు అషియమ్మ జైనుల్లాబ్దీన్, జైనుల్లాబ్దీన్ మరకయార్. ఓ మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆయన 1958లో మద్రాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ఎం) నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పుచ్చుకున్నారు. పట్టభద్రుడైన తర్వాత ఆయన భారతదేశపు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఒ)లో ఒక విఫలమైన హోవర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు మీద పనిచేయడానికి చేరారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరారు. అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్ఎల్ వి-ఎఎఎ)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వ్వి క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-ఎఎ అణుపరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడంజరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈయనకు భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మ భూషణ్ (1981), పద్మ విభూషణ్ (1990), భారతరత్న (1997)లు వరించాయి. అలాగే, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో కనీసం 30వరకు యూనివర్శిటీలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగుపెట్టారు. ఈయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాంపై వామపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా 87-ఏళ్ళ లక్ష్మీ సెహగల్ పోటీ చేశారు. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తారు. "ప్రజలు.. తమ భార్యాపిల్లలకు తమ పిల్లల పిల్లలకూ ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతిపరులౌతారు" అంటూ ఆయన బ్రహ్మచర్యాన్ని స్వీకరించారు. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిమూ పెళ్ళి చేసుకోవాలి. కానీ, కలాం ఖురాన్‌తో పాటు, భగవద్గీతను కూడా చదువుతారు. మతఘర్షణలను నిరసించే శాంతికాముకుడిగా పేరుగడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యారు. షిల్లాంగ్‌లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయారు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలాంను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

# మంత్రుల మధ్య మాటల మంటలు

## సీఎం దగ్గరకు పంచాయితీలు

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణలో పలువురు మంత్రుల మధ్య వివాదం కొనసాగుతోందని తెలిసిందే. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ తనను అవమానించేలా మాట్లాడారని, క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వివాదం పెద్దది అవకూడదని భావించి మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పడంతో అంతా సర్దుకున్నట్లే అనిపించింది. కానీ ఇదే వివాదంలో మంత్రి వివేక్ వెంకటస్వామిపై అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం సద్దుమణగలేదు. కులం ఆధారంగా కొందరు తనపై కుట్రచేస్తున్నారని వివేక్ ఆవేదన వ్యక్తంచేశారు. నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నామీద ఉంది. పార్టీ గెలిస్తే కాంగ్రెస్ లో నాకు మంచి పేరు వస్తుందని కొందరు కులం కార్డుతో కుట్రలు చేస్తున్నారు. ఆ సమావేశంలో నేను ఎవరినీ ఏమీ అనలేదు. కానీ విషయంపై వివేక్ స్పందించలేదని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మీటింగ్ లో నా ఫోన్ చూసుకుంటున్న. ఎవరినీ కించ పరచలేదు. ఆ తరువాత మరో మీటింగ్ జరిగితే అడ్లూరి లక్ష్మణ్ పక్కనే కూర్చొన్నాను. కానీ తాను మాదిగ అని అంటూ మాలలు తనను తక్కువ చేస్తున్నారనేలా మాట్లాడటం సరికాదు. అడ్లూరి లక్ష్మణ్ ను ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి (కాకా). నా తండ్రి వెంకటస్వామి జయంతి కార్యక్రమం కార్డులో అడ్లూరి లక్ష్మణ్ పేరు లేదని విమర్శించాడు. కానీ మంత్రి శ్రీధర్ బాబు తండ్రి జయంతి కార్యక్రమం కార్డులోనూ ఎవరి పేరు వేయలేదు. కొందరూ అడ్లూరి లక్ష్మణ్‌కు విషం ఎక్కిస్తు?న్నారు. దాంతో నాకు సంబంధం లేకున్నా వివాదాల్లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారని' వివేక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవిపై తనకు వ్యామోహం లేదని, దళితుల కోసం పోరాటం చేస్తున్న తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్‌లో మాల సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో సహచర మంత్రి వివేక్ తన గురించి మాట్లాడటం బాధాకరమన్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్. జయంతి కార్యక్రమాల్లో పేరు లేదని నేనెక్కడా మాట్లాడకపోయినా వివేక్ ఆ విషయాన్ని తనకు ఆపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. వివేక్ తండ్రి వెంకటస్వామి జయంతి వేడుకలు ధర్మపురిలో నిర్వహించిన తరువాతే నేను హైదరాబాద్ బయలుదేరాను. నా శాఖ కార్యక్రమానికి వచ్చి.. వస్తాడా రాడా..వెళ్లిపొమ్మంటారా అని మాట్లాడటం సరికాదు. మంత్రి పొన్నం ప్రభాకర్ నన్ను జంతువుతో పోల్చి మాట్లాడతే కనీసం ఖండించలేదని బాధతో అడిగాను. మరుసటి రోజు వివేక్ వ్యక్తిగతంగా ఫోన్ కాల్ చేస్తాడని భావించా. కానీ అలా జరగలేదు. నేడు నిజామాబాద్‌లో వ్యక్తిగతంగా నా పేరు తీయడం, నాపై విమర్శలు చేయడాన్ని వివేక్ విజ్ఞతకే వదిలేస్తున్నా. నేను కాంగ్రెస్ నేతను. ఏమైనా సమస్య వస్తే రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నవారు కూర్చుని మాట్లాడుకోవాలి. ఇలా టార్గెట్ చేసి కామెంట్స్ చేయడం బాధాకరం. తోటి మంత్రి దళితుడిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకపోగా.. అడిగినందుకు నన్ను తప్పు పడుతున్నారు. ఏం జరిగినా సరే.. నేను పార్టీ గీత దాటే వ్యక్తిని కాదని' అడ్లూరి స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి. మీడియాలో వచ్చిన వార్తలను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్ళానని మంత్రి సీతక్క తెలిపారు. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరానన్నారు. ఆదివాసి వీర వనితలు సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పిసిసి చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లాను. సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పిసిసి చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు. మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యత. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. తన శాఖలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెత్తనం ఏంటని మంత్రి కొండా సురేఖ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేడారం పనుల టెండర్లను తన అనుచరుడికి పొంగులేటి ఇప్పించే ప్రయత్నం చేయడం వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఏడు కోట్ల విలువైన టెండర్లకు సంబంధించి తన ప్రమేయం లేకుండా పొంగులేటి నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని కొండా సురేఖ సిద్దమైనట్లు ప్రచారం జరిగింది. ఇది తనకు అప్పగించిన మేడారం ఆలయం పనులు కనుక, సమస్య నిజమైతే వారితో మాట్లాడి పరిష్కరించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి సీతక్క తీసుకెళ్లారు. తమపై సీతక్క కంప్లైంట్ చేశారని సహచర మంత్రులు అనే వరకు విషయం వెళ్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఆ మాత్రం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తెలంగాణ మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తుండటం సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు తలనొప్పిగా మారుతోంది.

# గులాబీ పార్టీలో గ్రూపుల లొల్లి

మెదక్, అక్టోబరు 14, మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో గులాబీ పార్టీలో గ్రూపు విబేధాలు తారా స్థాయికి చేరుకుంటున్నాయి. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్రెడ్డి, కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి మూడు గ్రూపులుగా విడిపోయారు. ఏదైనా పార్టీ పెద్దలు హాజరయ్యే కార్యక్రమానికి మినహా ఇతరత్ర కార్యక్రమాల్లో ఎడమొహం పెడమొహంలా వ్యవహరిస్తుండడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి హాజరయ్యారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాత్రం కనిపించలేదు. ఏమిటని ఆరా తీస్తే తనకు ఆహ్వానం లేదని అందుకే హాజరుకాలేదని తెలిసింది. కాగా ఆదివారం కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తన సొంత మండలం నిజాంపేటలో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మాదేవేందర్రెడ్డి, శేరి సుభాష్రెడ్డి హాజరుకాలేదు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడుతున్న సమయంలో రానున్న ఎన్నికల్లో మెదక్ నుండి పోటీ చేస్తారా అన్న ప్రశ్నకు కంఠారెడ్డి స్పష్టంగా సమాధానం ఇచ్చారు. రానున్న రోజుల్లో మెదక్ అసెంబ్లీ సీటు తనకేనని, అధిష్టానంపై తనకు నమ్మకం ఉందని, కచ్చితంగా తాను పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో ఒక్కసారిగా పద్మాదేవేందర్రెడ్డి వర్గీ యులతో పాటు ఇతరులకు మింగుడు పడకుండా అయిందని ప్రచారం. మెదక్ అసెంబ్లీ సీటుపై గులాబీ పార్టీలో ఇప్పటి నుండే పోటీ నెలకొంది. ఇప్పటికే నియోజకవర్గంలో మూడు వర్గాలుగా విడిపోయి కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం పద్మాదేవేందర్రెడ్డి వ్యవహార శైలితో కార్యకర్తలు దూరం పెట్టడంతోనే ఓటమి పాలయ్యారు. తిరుపతిరెడ్డి బీఆర్ఎస్లో చేరకముందు నియోజక వర్గంలో పద్మకు, శేరి సుభాష్రెడ్డి మధ్య విబేధాలు పొడచూపాయి. రెండు గ్రూపులుగా పార్టీ కార్యకర్తలు వ్యవహరించా రు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో టికెట్టు దక్కకపోవడంతో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బీఆర్ఎస్లో చేరారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడం, కంఠారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కొనసాగించిన వ్యవహార శైలితో పద్మాదేవేందర్రెడ్డి వర్గీయులకు మింగుడు పడలేదు.

# సింగరేణికి ఇంటర్నేషనల్ బ్రాండ్

హైదరాబాద్, అక్టోబరు 14, అరుదైన లోహాల అన్వేషణ కోసం సింగరేణి సంస్థ హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయనుంది. దీని కోసం ఫ్యూచర్ సిటీలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించారు. విదేశీ నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు చేసుకునేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుంది. బొగ్గు ఉత్పత్తితో పాటు ఖనిజాల వెలికితీత రంగంలోకి అడుగు పెడుతున్న సింగరేణి.. త్వరలోనే భవన నిర్మాణ పనులను మొదలుపెట్టనుంది. తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అంతర్జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను విస్తరించడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా అరుదైన లోహాల అన్వేషణ , వెలికితీతకు అనుమతులు పొందిన నేపథ్యంలో.. విదేశీ సంస్థలతో సహకారం కోసం హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయాన్ని స్థాపించాలని ప్రణాళికలు రచిస్తోందిఫ్యూచర్ సిటీలో సింగరేణి కార్యాలయం ఏర్పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌లో పది ఎకరాల స్థలాన్ని సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. సీఎం ప్రకటన సింగరేణి అంతర్జాతీయ లక్ష్యాలకు మద్దతుగా నిలిచింది. హైదరాబాద్‌కు సమీపంలో, ఏడు మండలాల పరిధిలో ఉన్న 56 గ్రామాలను కలుపుతూ 30 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అంతర్జాతీయ సంస్థలను పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆహ్వానిస్తున్న ఈ ప్రాంతంలో సింగరేణికి పది ఎకరాలు కేటాయించడానికి నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన హక్కు పత్రాలను అప్పగించేందుకు చర్యలు చేపట్టనున్నారు. స్థలం అందుబాటులోకి వచ్చిన వెంటనే.. సింగరేణి తన అంతర్జాతీయ స్థాయి కార్యాలయ నిర్మాణానికి సన్నద్ధమవుతోంది. ఈ భవనానికి సంబంధించిన నమూనాల కోసం ఇప్పటికే నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. సింగరేణి సీఎండీ ఎన్. బలరాం మాట్లాడుతూ.. 'భవిష్యత్ అవసరాలకనుగుణంగా' ఈ ఆఫీస్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికి పర్యాయపదంగా ఉన్న సింగరేణి, ఇప్పుడు అరుదైన లోహాలు వంటి కీలకమైన ఖనిజాల అన్వేషణ దిశగా అడుగులు వేస్తోంది. లిథియం, టైటానియం వంటి అరుదైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. ఈ లోహాలను గుర్తించడం, వెలికితీయడం కోసం వివిధ దేశాలలోని నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సంకల్పించింది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం ఈ భాగస్వామ్యాలకు ఒక కేంద్రంగా పనిచేయనుంది. ఈ విస్తరణ సింగరేణికి మాత్రమే కాకుండా... తెలంగాణ రాష్ట్రానికి కూడా అపారమైన ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలను చేకూర్చనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఖనిజాల వెలికితీత రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా విదేశీ పెట్టుబడులు, నూతన సాంకేతికత రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి. ఈ ముందడుగుతో సింగరేణి ఒక రాష్ట్ర సంస్థ స్థాయి నుంచి అంతర్జాతీయంగా విస్తరించే సంస్థగా మారుతోంది.

# హైదరాబాద్ టూ శ్రీశైలంగా వయా నల్లమల

## హెలి టూరిజం...

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణ పర్యాటక రంగానికి కొత్త ఉత్సాహం రానుంది. రాష్ట్ర ప్రభుత్వం హెలీ టూరిజానికి శ్రీకారం చుట్టింది. మొదటి దశలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభించేందుకు పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పర్యాటక శాఖ ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి హెలికాప్టర్ సేవలను ప్రారంభించనుంది. 'ఈజ్ మై ట్రిప్' వంటి ప్రముఖ సంస్థలతో చర్చలు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మొదట వారాంతాల్లో సేవలు నడిపి, ప్రజల ఆదరణ బట్టి సేవలను విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు రానున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ సేవలు హైదరాబాద్- శ్రీశైలం మధ్య అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్ నల్లమల అడవులు, సోమశిల, అమరగిరి వంటి ప్రాంతాల అందాలను పై నుంచి చూపిస్తూ శ్రీశైలం చేరుకునేలా రూట్ ప్లాన్ సిద్ధం చేశారు. శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నందున, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు నుంచి ఆరు గంటలు పడుతోంది. అయితే హెలికాప్టర్ ద్వారా ప్రయాణిస్తే కేవలం గంటలోపే గమ్యం చేరుకోవచ్చు. దీంతో ఉద్యోగులు, కుటుంబాలు, అంతర్జాతీయ పర్యాటకులు వీకెండ్ ట్రిప్‌లకు సౌకర్యవంతంగా ఈ సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ఒక్కో హెలికాప్టర్లో ఆరుగురు నుంచి ఎనిమిది మంది ప్రయాణించే సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. పర్యాటక శాఖ ఈ టూర్‌ను రెండు నుంచి మూడు రోజుల ప్యాకేజీ రూపంలో రూపొందిస్తోంది. ఇందులో ప్రయాణం, దర్శనం, వసతి వంటి అన్ని సౌకర్యాలు ఉంటాయి. త్వరలోనే టికెట్ ధరలు ఖరారు చేసి, బుకింగ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్‌ను ప్రారంభించనుందిహెలీ టూరిజం విజయవంతమైతే, రెండవ దశలో వరంగల్, ములుగు జిల్లాల్లోని రామప్ప ఆలయం, లక్నవరం సరస్సు వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు కూడా హెలికాప్టర్ సర్వీసులను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో తెలంగాణ పర్యాటకం దేశ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి నాటికి ప్రారంభమయ్యే ఈ హెలీ టూరిజం ప్రాజెక్ట్ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# సేఫ్ రైడ్ ఛాలెంజ్...

హైదరాబాద్, అక్టోబరు 14,తెలంగాణ ఆర్టీసీ ఎండీగా నాలుగేళ్లు సేవలందించిన వీసీ సజ్జనార్ ఇటీవల హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. వచ్చిరాగానే పోలిసింగ్ విధానంలో ఆయన తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రజల్లో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే వాహనదారుల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించే లక్ష్యంతో సేఫ్‌రైడ్ ఛాలెంజ్ అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు ప్రయాణం స్టార్ట్ చేసే ముందు హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ కట్టుకోవడం వంటి భద్రతా చర్యలను పాటిస్తూ ఒక చిన్న వీడియో లేదా ఫోటో తీసి, తన ముగ్గురు స్నేహితులను లేదా కుటుంబ సభ్యులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని చెప్పుకొచ్చారు. ఇలా చేయడం ద్వారా అతిగా సోషల్ మీడియా ఉపయోగించే యువతలో మార్పు తీసుకురావచ్చని.. వారికి రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన తేవొచ్చని తెలిపారు. సేఫ్టీ ఎప్పుడూ ఫ్యాషన్ అవుట్ కాదు..మీ ప్రతి ప్రయాణం మిమ్మల్ని, మీకు ఇష్టమైన వారిని రక్షించుకునే నిర్ణయంతో మొదలవుతుంది ఆయన రాసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనాలని మనం అందరం కలిసి సేఫ్టీని 2025లో కూలెస్ట్ ట్రెండ్‌గా మార్చుదాం అని ఆయన పిలుపునిచ్చారు.

# గంజాయిని పట్టిస్తున్న డ్రోన్స్...

అదిలాబాద్, అక్టోబరు 14, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండల పరిధిలో గంజాయి సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ డ్రోన్ సహాయంతో పంట భూములపై పర్యవేక్షణ నిర్వహించారు. డ్రోన్ సర్వే ద్వారా గంజాయి మొక్కలు సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండల పోలీస్ అధికారులు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే నిర్మూలన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో కెరిమెరి మండలంలోని నారాయణగూడా గ్రామం, అంతపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాథోడ్ బాలాజీ అనే వ్యక్తి వ్యవసాయ పొలంలో పత్తి, కంది పంటల మధ్యలో అంతరపంటగా గంజాయి సాగు చేశాడు. గాలింపు చర్యల్లో భాగంగా మొత్తం 51 గంజాయి మొక్కలు గుర్తించారు. ఆ మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ.. గంజాయి సాగు, రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా తీవ్ర నేరం అని, ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయనీ, గత జూన్ 2025 నుండి ఇప్పటికి ఆసిఫాబాద్ సబ్ డివిజన్ లో 51 కేసులు కాగా, 560 మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా ఈ నేరాలకు దూరంగా ఉండి, గంజాయి సాగు జరుగుతున్న సమాచారాన్ని వెంటనే డయల్ 100 లేదా 8712670551 నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు తగిన పారితోషికం అందించబడుతుందని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పేర్కొన్నారు. గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం లేదా మొక్కల పెంపకం జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చర్యలను కొనసాగిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. గ్రామాల పరిధిలో డ్రోన్ సర్వేలు, స్థానిక పోలీస్ బృందాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాలిటిక్స్ లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..

కడప, అక్టోబరు 14, ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల.మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉ ంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి.రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉ ండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు.వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉ ంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.



# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

విజయవాడ, అక్టోబరు 14, రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉ ంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

విజయవాడ, అక్టోబరు 14, విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కేలెటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

# 22 ఏ కిందకు ఎకరాల భూమి అమ్మకోలేరు..వాడుకోలేరు

ఏలూరు, అక్టోబరు 14, కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితాలోకి వస్తాయి. ఈ భూములను అమ్ముకోలేరు.. వారసులకు పంచలేరు.మండలంలో అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# బాలయ్యకు మంత్రి పదవి...?

అనంతపురం, అక్టోబరు 14, తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరూ అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉ ంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణల దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు.2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టిడిపి అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉ న్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు.తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

విశాఖపట్టణం, అక్టోబరు 14, జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు.అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ.1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ ఎ హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది," అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం ఎ సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి.

# నిమ్మరసంతో ఎన్నో ప్రయోజనాలు... వీరికి మాత్రం డేంజర్..!!



నిమ్మకాయ. ప్రతీ ఇంటా వినియోగిస్తారు. ఆయుర్వేద ప్రకారం నిమ్మ మనకు అనేక లాభాలను అందిస్తుంది. నిమ్మరసంలో అనేక పోషకాలు ఉంటాయి. ఆరోగ్ పరంగా ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. నిమ్మరసాన్ని తాగే విషయంలో చాలా మందికి అనేక సందేహాలు ఉంటాయి. అనేక మంది ఉదయం వేళ వేడి నీళ్లతో నిమ్మ రసం తీసుకుంటారు. అయితే, కొందరికి మాత్రం నిమ్మ రసం నిత్యం తీసుకోవటం మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం శరీరంలో అనేక రకాల జీవక్రియలకు మేలు చేస్తుంది. ఆరోగ్యవంతమైన వ్యక్తులు నిమ్మరసాన్ని తాగవచ్చు. అయితే, అసిడిటీ, అల్సర్, కడుపు నొప్పి, పొట్టలో అసౌకర్యం ఉన్నవారు నిమ్మరసాన్ని పరగడుపున తాగకూడదు. జీర్ణాశయ సంబంధిత మెడిసిన్లను వాడేవారు కూడా నిమ్మరసాన్ని పరగడుపున సేవించకూడదు. అయితే నిమ్మరసం దంతాల ఎనామిల్‌పై ప్రభావం చూపిస్తుంది. కనుక దీన్ని నేరుగా తాగకూడదు. కచ్చితంగా నీటిలో కలిపి సేవించాల్సి ఉంటుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ నిమ్మరసం కలిపి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌కు 30 నిమిషాల ముందు తాగటం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దీని ద్వారా జీర్ణయ మెరుగు పడుతుంది. రోజంతా బయట తిరిగేవారు లేదా పనిచేసేవారు ఉదయం నిమ్మరసాన్ని సేవిస్తుంటే శరీరంలోని నీరు బయటకు వెళ్లకుండా ఉంటుంది. ఎలక్ట్రోలైట్స్ సమస్థితిలో ఉంటాయి. దీని వల్ల శరీరంలో వేడి చేరదు. శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. నిమ్మరసంలో విటమిన్ సి ఉండటంతో ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా నిమ్మరసం ఎంతో మేలు చేస్తుంది. నిమ్మరసాన్ని రోజూ సేవిస్తుంటే జీర్ణశక్తి పెరిగి మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. ఇలా నిమ్మరసాన్ని సేవించడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# నిద్రలోనే 'గుండెపోటు'..? ఈ రూల్ పాటిస్తే సేఫ్..!



ప్రస్తుతం మారుతున్న జీవనశైలి కారణంగా గుండె జబ్బులు అధికం అయ్యాయి. చిన్నా పెద్దా అని తేడా లేకుండా చాలా మంది గుండెపోటుతో బాధపడుతున్నారు. ఇటీవలి కాలంలో ఉరుకుల పరుగుల జీవితం కావడంతో మారిన ఆహారపు అలవాట్ల కారణంగా చిన్నవయసులోనే అనేక మందికి గుండెపోటు వస్తుందని వైద్యులు చెబుతున్నారు. అయితే గుండె పోటు వచ్చే ముందు గుండె వేగంగా కొట్టుకోవడం, చెమటలు పట్టడం, ఛాతీలో అసౌకర్యంగా అనిపించడం, ఒళ్లు నొప్పులు, తల తిరిగినట్లుగా అనిపించడం లాంటి లక్షణాలు ఉంటాయని నిపుణులు తెలిపారు. ఈ లక్షణాలు గమనిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. అయితే ఈ మధ్య కాలంలో నిద్రలోనే గుండెపోటుతో చాలామంది అకాల మరణం చెందుతున్నారు. చాలామందికి నిద్రలోనే గుండెపోటు రావడంతో ఆ విషయం కుటుంబ సభ్యులకు చేరే లోపే ప్రాణాలు కోల్పోతున్నారు. ఓ వైపు ఆరోగ్యకరమైన నిద్రతో గుండె పదిలంగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నా నిద్రలో వచ్చే గుండెపోటు ఇప్పుడు పెను సమస్యగా మారింది. నిద్రలో మన శరీరం విశ్రాంతి తీసుకుంటున్నా గుండె పని చేస్తుందనేది మనకు తెలిసిందే. అయితే గుండె లయ తప్పడం, గుండెలోని ధమనులు మూసుకుపోవడం, అధిక రక్తపోటు లాంటి సమస్యల కారణంగా నిద్రలో గుండెపోటు వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎప్పటికప్పుడు వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు. మరిన్ని కనుగొనండి జీవనశైలి వార్తల సేవలు ప్రకటన సేవలు వీడియో వార్తలు నగరం వార్తల సేవలు ప్రయాణ వార్తల సేవలు ంశ్రీబనీ ఖీవజీట "ఫోన్ బెడ్ మీదే పెట్టుకుని పడుకుంటున్నారా? తీవ్ర హెచ్చరిక!" అలాగే నిద్రపోయే ముందు డీప్ బ్రీత్ తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఇలా డీప్ బ్రీత్ తీసుకోవడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుందంటున్నారు. నిద్ర పోయే ముందు డీప్ బ్రీతింగ్ సాధన చేయడానికి 4-7-8 రూల్?ను పాటించాలని వైద్యులు వివరిస్తున్నారు. అంటే 4 సెకన్ల పాటు శ్వాస తీసుకోవడం, 7 సెకన్ల పాటు శ్వాసను అలాగే బంధించడం.. 8 సెకన్లు పాటు శ్వాసను వదిలిపెట్టాలని డాక్టర్లు చెబుతున్నారు. ఈ రూల్?ను క్రమం తప్పకుండా పాటించడం వల్ల హృదయ స్పందన రేటు, రక్తపోటును తగ్గిస్తుందని వైద్యులు వివరిస్తున్నారు.

# చేపనూనెతో బెనిఫిట్స్ తెలిస్తే అసలే వదిలిపెట్టరు!

ప్రస్తుతం ఆరోగ్యం కోసం చాలామంది ప్రత్యేకమైన శ్రద్ధను పెడుతున్నారు. ప్రస్తుత కాలంలో వస్తున్న అనారోగ్య సమస్యల కారణంగా ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలి? ఏం తినాలి? ఎటువంటి నూనెలు వాడాలి? అనేది ప్రత్యేకంగా ఫోకస్ చేస్తున్నారు. ఇక ఆరోగ్యం కోసం చేప నూనె ఎంతో బాగా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. చేపనూనే తీసుకుంటే ట్రై గ్లిజరైడ్స్ కు చెక్ ఫిష్ ఆయిల్ లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ముఖ్యంగా వజూజీ మరియు డి హెచ్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇవి మన శరీర ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. ఇక చేప నూనెతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే చేప నూనె మన శరీరంలో ట్రై గ్లిజరైడ్స్ ను గణనీయంగా తగ్గిస్తుంది. మన రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ చేప నూనెతో తగ్గుతాయి. చేప నూనె మన అధిక రక్తపోటును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యంతో పాటు మెదడుకు ఆరోగ్యం చేప నూనె ను నిత్యం మనం ఆహారంలో భాగంగా తీసుకుంటే గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు. చేప నూనెను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు ఆరోగ్యంగా ఉండడానికి సరైన పనితీరు కావలసిన డి హెచ్ ఏ ను చేప నూనె అందిస్తుంది. చేప నూనె మన మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చేపనూనెతో కీళ్ళ నొప్పులకు చెక్ తీవ్రమైన ఆందోళన, మానసిక అశాంతి, నిరాశ నిస్పృహలు వంటి రుగ్మతలను తగ్గించడంలో చేప నూనె ఉపయోగపడుతుంది. చేప నూనెతో మన జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. అంతేకాదు రుమటాయిడ్ ఆర్థరైటిస్ తో బాధపడుతున్న వారు తీసుకుంటే చాలా మంచిది. ఇది నొప్పిని తగ్గించి, ఉదయం పూట కీళ్ల స్టిఫ్నెస్ ను తగ్గిస్తుంది. చేప నూనె కంటి ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.

# మీ జుట్టు ఒత్తుగా మరియు పొడవుగా పెరగడానికి రైస్ వాటర్ ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా



ఇంట్లోనే జుట్టు సంరక్షణ జుట్టు సంబంధిత సమస్యల నుండి మీరు సులభంగా వదిలించుకోవడానికి ఇక్కడ 5 మార్గాలు ఉన్నాయి. ఈ పద్ధతి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, దీనిని జుట్టుకు అమృతం అని కూడా పిలుస్తారు. ప్రత్యేక నీటితో జుట్టును ఎలా మృదువుగా చేయాలో ఇక్కడ తెలుసుకోండి. జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి మనం ఏమి చేయము, కొన్నిసార్లు గుడ్డు హెయిర్ మాస్క్‌ని సిద్ధం చేయండి లేదా మెహందీ లేదా వోంగిదాట్ చికిత్సతో పోషణ చేయండి. అయినప్పటికీ, జుట్టులో గుర్తించదగిన తేడా లేదు. సరికాని పోషకాహారం కాకుండా, అసలైన జుట్టు సమస్య గురించి తెలియకుండా అకస్మాత్తుగా చికిత్స చేయడం కూడా ఒక కారణం. పితృ పక్షంలో చంద్ర గ్రహణం: ప్రాముఖ్యత మరియు ఆచారాలు, గ్రహణ సమయంలో పిండ ప్రధానం చేయవచ్చా? ఈ చికిత్సలన్నింటినీ పక్కన పెడితే, జుట్టును మృదువుగా మరియు దృఢంగా మార్చుకోవడానికి ఇక్కడ ఒక సులభమైన మార్గం ఉంది. ఇది బియ్యం నీరు, జుట్టును బలోపేతం చేసే ఈ మార్గం శతాబ్దాల నాటిది. పరిశోధన ప్రకారం, జపనీస్ మహిళలు వెంట్రుకలు వేగంగా మరియు మందంగా పెరగడానికి బియ్యం నీటిని ఉపయోగించారు. శాస్త్రవేత్తలు నిర్వహించిన ఒక పరిశోధన ప్రకారం, బియ్యం నీటిలో ఉండే ఇనోసిటాల్ అనే పదార్థం దెబ్బతిన్న జుట్టును వేగంగా రిపేర్ చేయడానికి ప్రోత్సహిస్తుంది, ఇది శిరోజాలను ఆరోగ్యవంతంగా చేస్తుంది.

జుట్టుకు చాలా ప్రయోజనాలు ఉంటాయి కొరియన్ గ్లాస్ స్కిన్ పొందడానికి రైస్ వాటర్ మరియు పేస్ట్ యొక్క వివిధ ఉపయోగాలు గురించి మీరు విని ఉండవచ్చు. ఇది జుట్టుకు ఎంత మేలు చేస్తుందో చర్మానికి కూడా అంతే మేలు చేస్తుంది. పరిశోధన ప్రకారం, బియ్యం నీరు దెబ్బతిన్న జుట్టును రిపేర్ చేస్తుంది, దానిని బలపరుస్తుంది మరియు మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చాలా ప్రయోజనాలతో, మీరు బియ్యం నీటిని 5 మార్గాల్లో ఉపయోగించవచ్చు. నేటి రాశి ఫలాలు: ఈరోజు తులా రాశివారికి అదృష్టం మీకు అనుకూలంగా ఉంటుంది రైస్ వాటర్ స్ప్రే మీరు బియ్యం కడిగిన నీటిని స్ప్రే బాటిల్‌లో ఉంచండి. ఇప్పుడు ఈ నీటిని మీ జుట్టు మరియు స్కాల్ప్‌కు అప్లై చేసి రోజూ స్క్రబ్ చేయండి. ఇది జుట్టు పెరుగుదలను పెంచుతుంది మరియు శిరోజాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. రైస్ వాటర్ షాంపూ తయారు చేయడం ఇలా మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. మీరు ఏ షాంపూ వాడుతున్నారో అది మరింత పవర్ ఫుల్ గా తయారవుతుందని మీకు తెలుసా? దీని కోసం, మీరు చేయాల్సిందల్లా బియ్యం నీటిలో కొంచెం షాంపూ కలపండి, ఆపై ఈ మిక్సర్‌తో మీ జుట్టును కడగాలి. అంతే, మీ జుట్టు సిల్కీగా మరియు మెరిసేలా మారుతుంది. ఈ విధంగా మీ జుట్టును శుభ్రంగా ఉంచండి మీరు మీ షాంపూలో బియ్యం నీటిని ఉపయోగించకూడదనుకుంటే, మీ జుట్టును కడగడానికి ఈ నీటిని ఉపయోగించవచ్చు. ఇది జుట్టుకు కండిషన్డ్ లుక్‌ని ఇస్తుంది మరియు పొడిని తొలగిస్తుంది. తల దురద నుంచి ఉపశమనం లభిస్తుంది జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే, ఒక గిన్నెలో బియ్యం నీళ్లను నింపండి, ఇప్పుడు మీ జుట్టును అందులో నానబెట్టి, కాసేపు అలాగే ఉంచుకోండి. ఇది డ్రై హెయిర్‌తో పాటు చుండ్రు మరియు దురద స్కాల్ప్‌ను తొలగిస్తుంది. హెయిర్ స్పా ఇలా జరుగుతుంది మీరు పార్లర్‌లో హెయిర్ స్పా కోసం కనీసం రూ. 1000 ఖర్చు చేస్తారు. ఇప్పుడు అదే ట్రీట్ మెంట్ ను ఇంట్లో ఉచితంగా పొందితే ఎలా ఉంటుంది? దీని కోసం బియ్యం నీళ్లలో పెరుగు, కొబ్బరినూనె కలిపి అప్లై చేయాలి. ఇది జుట్టుకు పోషణ అందించడంతో పాటు చిట్లకుండా చేయడంలో సహాయపడుతుంది.

# ఉల్లిపాయ పొట్టును పారేయకండి..ఇలా చేస్తే జుట్టు రాలడం ఆపి, ఒత్తుగా పెరుగుతుంది

తరచుగా మహిళలు ఉల్లిపాయ పొట్టును వంట చేసేటప్పుడు వాటిని పనికిరానిదిగా భావించి చెత్తబుట్టలో వేస్తారు. కానీ ఉల్లిపాయ తొక్కలు ఆరోగ్యానికి మాత్రమే కాకుండా మీ జుట్టు సంరక్షణకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయని మీకు తెలుసా. ఎందుకంటే ఉల్లిపాయ పోషకాల గని. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అదే విధంగా ఉల్లిపాయ పొట్టులో కూడా శక్తివంతమైన ఫ్లేవనాయిడ్లు, క్వెర్సెటిన్, ఎల్-ట్రిప్టోఫాన్, కాల్షియం, పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు సంబంధిత సమస్యలను తొలగించి జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. జుట్టు పొడవుగా మరియు మెరుస్తూ ఉండటానికి ఉల్లిపాయ తొక్కలను ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం. ఉన్ని అప్పం లేకుండా ఓనం అసంపూర్ణం..ఈ స్వీట్ తో ఓనం మరింత స్పెషల్ జుట్టు సంరక్షణలో ఉల్లిపాయ పొట్టు ఏవిధంగా సహాయపడుతుంది ఉల్లిపాయ తొక్కలు జుట్టు రాలడాన్ని ఆపుతాయి ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఉడకబెట్టి, చల్లార్చి, ఆపై ఈ నీటితో తలపై కొంత సమయం పాటు మసాజ్ చేసిన తర్వాత, జుట్టును కడగాలి. ఇది చుండ్రు సమస్యను తొలగిస్తుంది, ఇది కాకుండా, కలబందను ఉల్లిపాయ తొక్క నీటిలో





కలిపి అప్లై చేయండి. ఇది చుండ్రును పోగొట్టడమే కాకుండా జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. అలాగే ఉల్లిపాయ పొట్టును మిక్సీలో మెత్తగా రుబ్బుకుని, కలబందతో కలిపి అప్లై చేసుకోవచ్చు. హెయిర్ టోనర్ ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు మీ పొడి మరియు నిర్జీవమైన జుట్టుతో మీరు ఇబ్బంది పడుతుంటే, మీరు ఉల్లిపాయ తొక్కలను హెయిర్ టోనర్‌గా ఉపయోగించవచ్చు. ఈ ఉల్లిపాయ టోనర్‌ను తయారు చేయడానికి, ఉల్లిపాయ పొట్టును వాటి రంగు గోధుమ రంగులోకి వచ్చే వరకు నీటిలో ఉడకబెట్టండి. జుట్టు పెరుగుదల ఉల్లిపాయ తొక్కతో టీ తయారు చేసి, దానితో మీ జుట్టును శుభ్రం చేసుకోండి. ఉల్లిపాయ తొక్కలు జుట్టు మీద ఎఫెక్టివ్ గా పనిచేస్తాయి. ఇందులో చాలా ఎక్కువ మొత్తంలో సల్ఫర్ ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది, ఇది జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి. జుట్టు రంగు మీ జుట్టు అకాలంగా బూడిద రంగులోకి మారడం ప్రారంభించినట్లయితే, ఉల్లిపాయ పొట్టు కూడా దీనికి పరిష్కారాన్ని కలిగి ఉంటాయి. ఉల్లిపాయ పొట్టులు జుట్టు పెరుగుదలను పెంచడమే కాకుండా మంచి సహజమైన హెయిర్ డైగా కూడా పనిచేస్తాయి. దీని కారణంగా జుట్టు బంగారు గోధుమ రంగును పొందుతుంది. దీన్ని చేయడానికి, ఉల్లిపాయ తొక్కలను నీటిలో ఒక భాగానికి వేసి సుమారు గంటసేపు ఉడకబెట్టండి. దీని తరువాత, రాత్రిపూట చల్లబరచడానికి వదిలివేయండి. మరుసటి రోజు ఈ నీటిని ఫిల్టర్ చేసి జుట్టుకు పట్టించాలి. జుట్టు కడగడానికి ముందు 30 నిమిషాలు ఆరనివ్వండి. ంటలవతీబితిబవఎవనిబి చుండ్రును దూరం చేస్తుంది మారుతున్న వాతావరణంలో ప్రజలు తరచుగా చుండ్రు సమస్యను ఎదుర్కొంటారు. దీని కారణంగా జుట్టు వేగంగా రాలడం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఈ సమస్యను వదిలించుకోవడానికి ఉల్లిపాయ పొట్టు సహాయం తీసుకోవచ్చు. ఈ నివారణ కోసం, ఉల్లిపాయ పొట్టును నీటిలో బాగా ఉడకబెట్టి, ఫిల్టర్ చేసి చల్లబరచండి. నీరు చల్లబడినప్పుడు, ఈ నీటితో తలకు మసాజ్ చేసి జుట్టును కడగాలి. చర్మం కోసం ఉల్లిపాయ పొట్టు ఉల్లిపాయ తొక్కలో విటమిన్ ఎ, సి మరియు ఇ ఉంటాయి. కాబట్టి ఇది మీ చర్మానికి కూడా మేలు చేస్తుంది. ఉల్లిపాయ తొక్క నీటిలో శెనగపిండి మరియు చిటికెడు పసుపు వేసి పేస్ట్ చేయండి. దీన్ని మీ ముఖంపై 15 నుండి 20 నిమిషాల పాటు అప్లై చేసి, ఆపై మీ ముఖం కడగాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండు సార్లు వేసుకోవడం వల్ల ముఖంపై ఉన్న మచ్చలు తొలగిపోతాయి.

# పొరపాటున కూడా వీటిని నేరుగా ముఖంపై అప్లై చేయకండి, ఉన్న అందం కాస్తా పాడవుతుంది

మార్కెట్ నుండి వంటగది వరకు చాలా విషయాలు ఉన్నాయి, అవి మన చర్మానికి ప్రయోజనకరంగా మనం భావిస్తాం, అయితే వాటిని నేరుగా ముఖంపై ఉపయోగించడం వల్ల అందానికి బదులుగా చర్మానికి హాని కలుగుతుంది. మీ చర్మం పాడవకూడదని మీరు కూడా కోరుకుంటే, పొరపాటున కూడా ముఖానికి నేరుగా అప్లై చేయకూడని కొన్ని పదార్థాలను ఇక్కడ తెలియజేస్తున్నాము, వాటిపై జాగ్రత్తగా ఉండండి. మీ చర్మాన్ని కాపాడుకోండి. ఈ రాశుల వారు అన్నింటిలోనూ పర్ఫెక్ట్.ఇందులో మీ రాశి ఉందా? నిమ్మరసం తక్షణ గ్లో కోసం తరచుగా మనం నిమ్మరసం లేదా దాని పై తొక్కను ముఖంపై అప్లై చేస్తాము, కానీ నిజానికి ఇది చర్మానికి హాని కలిగిస్తుంది. పరిశోధన ప్రకారం, దీన్ని నేరుగా చర్మానికి పూయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది మరియు దద్దుర్లు లేదా అలెర్జీలను పెంచుతుంది. కాబట్టి ఈ రెసిపీలో మరేదైనా మిక్స్ చేసినా నేరుగా ముఖానికి రాసుకోకండి. ఆవాల నూనె ఆవాల నూనెను పురాతన కాలం నుండి శరీరం మరియు ముఖానికి అప్లై చేయడానికి ఉపయోగిస్తున్నారు, దీనికి అనేక ప్రయోజనాలు కూడా ఉన్నాయి. కానీ ప్రయోజనాలతో వచ్చేది దాని ప్రతికూలతలను కూడా కలిగి ఉంటుంది. ప్రతి ఒక్కరి చర్మం రకం భిన్నంగా ఉంటుంది మరియు మీ చర్మంపై ప్రభావం చూపకపోతే మీ చర్మం నల్లగా మారే అవకాశం ఉంది. ఇది కాకుండా, ఎరుపు మొటిమలు మరియు మచ్చలు ఏర్పడవచ్చు. ఈ నెలలో మాలవ్య రాజయోగం వల్ల ఈ రాశుల వారికి ధనాన్ని, అదృష్టాన్ని ప్రసాదిస్తుంది.! ఆస్తులు, కొత్త వాహనాలు వెల్లుల్లి ఉపయోగం చర్మ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి మనం వంటగదిలోని కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు. నిపుణుల ప్రకారం, వెల్లుల్లిని నేరుగా ముఖంపై ఉపయోగిస్తే దద్దుర్లు, ఎగ్జిమా మరియు వాపులకు కారణమవుతాయి. కాబట్టి ముఖానికి ముఖ్యంగా వేడిలో వెల్లుల్లిని ఉపయోగించకండి. ఉప్పు వాడకం మీ ఇంట్లో డబ్బు సమస్యలను తగ్గించుకోవాలనుకుంటున్నారా? అప్పుడు వాస్తు ప్రకారం 'ఇలా' చేయండి.మీద చర్మం మిగిలిన శరీర భాగాల కంటే చాలా సున్నితంగా ఉంటుంది, అందుకే ఉప్పును ఉపయోగించడం వల్ల ముఖానికి హానికరం అని నిరూపించవచ్చు. చర్మవ్యాధి నిపుణులు ప్రకారం, చర్మాన్ని ఉప్పుతో స్క్రబ్ చేయడం లేదా ఉప్పు నీటిని ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారుతుంది. దీని కారణంగా ముఖం మీద చుండ్రు లేదా దురద సమస్య పెరుగుతుంది. కాబట్టి ఉప్పు వాడకూడదు. బేకింగ్ సోడా ఇంటి నివారణలలో బేకింగ్ సోడాను ఉపయోగించడం గురించి మీరు విని ఉండవచ్చు



# సినిమా



## బేబమ్మ కెరీర్ డిసైడ్ చేసే సినిమాలు..!



ఉప్పెన సినిమాతో టాలీవుడ్ లో తొలి సినిమాతోనే పాపులర్ అయ్యింది కృతి శెట్టి. ఆ సినిమా తర్వాత శ్యాం సింగ రాయ్, బంగార్రాజు సినిమాలు సక్సెస్ వచ్చినా ఆ తర్వాత మొదలైంది అసలు సినిమా. అప్పటి నుంచి లాస్ట్ ఇయర్ వచ్చిన మనమే వరకు కూడా కృతి శెట్టి సినిమా అంటే అది ఫ్లాపే అన్న విధంగా రిజల్ట్ ఉండేది. తెలుగులో స్టార్ డం వస్తే ఆ ఇంపాక్ట్ పాన్ ఇండియా లెవెల్ లో ఉంటుందని గుర్తించి ఇక్కడ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. ఐతే ఈలోగా కోలీవుడ్ నుంచి ఆఫర్స్ రాగా అవి చేస్తూ వస్తుంది కృతి శెట్టి. కీర్తి సురేష్ ప్రదీప్ రంగనాథన్ తో ఒ.ఎ.ఐ.. తమిళ్ లో మొదట సైన్ చేసిన సినిమా జినీ. రవి మోహన్ లీడ్ రోల్ లో వస్తున్న ఈ సినిమాలో కృతి శెట్టితో పాటు కళ్యాణి ప్రియదర్శన్ కూడా మరో హీరోయిన్ గా చేస్తుంది. ఈ సినిమాతో పాటు ఒ.ఎ.ఐ అంటూ ప్రదీప్ రంగనాథన్ తో ఒక యూత్ ఫుల్ మూవీ చేస్తుంది అమ్మడు. విఘ్నేష్ శివన్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఇక ఈ సినిమా తర్వాత కార్తితో వా వాతియార్ కూడా చేస్తుంది. ఐతే కృతి శెట్టి లక్కో ఏమో కానీ ఈ 3 సినిమాలు ఒకే మంత్ లో రాబోతున్నాయి. ంశ్రీబనీ ఖీవజీట – మన శంకరవరప్రసాద్ గారు.. తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ ఎంత? కార్తి వా వాతియార్ డిసెంబర్ 5 వస్తుంటే.. ప్రదీప్ తో చేసిన ఎల్.ఐ.కె డిసెంబర్ 18న రిలీజ్ అవుతుంది. ఈ రెండిటితో పాటు రవి మోహన్ జినీ కూడా అటు ఇటుగా డిసెంబర్ లోనే రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. కోలీవుడ్ లో ఈ 3 సినిమాలతో తన టాలెంట్ చూపించబోతుంది అమ్మడు. కృతి శెట్టి కి ఈ 3 సినిమాలే చివరి అవకాశమని చెప్పొచ్చు. వీటిలో ఏది వర్క్ అవుట్ అయినా అమ్మడికి మరిన్ని అవకాశాలు వస్తాయి. ఒకవేళ తేడా వస్తే మాత్రం ఇక కెరీర్ చాలా రిస్క్ లో పడినట్టు అవుతుంది. 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా.. ఉప్పెన సినిమా తర్వాత వచ్చిన ప్రతి సినిమా చేస్తూ వచ్చింది కృతి. ఐతే అందులో కథాబలం ఉన్న సినిమాలు ఉన్నా ఎందుకో అమ్మడి బ్యాడ్ లక్ వల్ల వర్క్ అవుట్ కాలేదు. ఐతే తమిళ్ లో రాబోతున్న 3 సినిమాలు ఒకదానికి మించి మరొకటి అనేలా ఉన్నాయి. ఆ సినిమాల్లో ఏ సినిమా సక్సెస్ అయినా కృతికి మళ్లీ మంచి క్రేజ్ వస్తుంది. తెలుగులో అమ్మడికి మంచి ఫాలోయింగ్ ఉన్నా అది సినిమా సక్సెస్ చేయడానికి సరిపోవట్లేదని మేకర్స్ అమ్మడిని పక్కన పెట్టేశారు.

## మా నాన్న కంటే ఎక్కువ ప్రయారిటీ మీకే ఇచ్చా – కీర్తి సురేష్ కీర్తి సురేష్..

కీర్తి సురేష్.. చైల్డ్ ఆర్టిస్ట్ గా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. అతి తక్కువ సమయంలోనే భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. తెలుగులో నేను శైలజా సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి.. 'మహానటి' సినిమాతో ఓవర్ నైట్ లోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. అంతేకాదు ఈ సినిమాతో ఏకంగా ఉత్తమ నటి విభాగంలో జాతీయ అవార్డును అందుకొని అందరినీ ఆశ్చర్యపరిచింది. విభిన్నమైన కథలను ఎంపిక చేసుకుంటూ తన పాత్రలతో ప్రేక్షకులను అబ్బురపరుస్తున్న కీర్తి సురేష్.. తాజాగా జగపతిబాబు హోస్ట్ గా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి అతిథిగా విచ్చేసింది.. ఇందులో ఎన్నో విషయాలను పంచుకున్న ఈమె.. తన తండ్రి కంటే ఎక్కువ ప్రయారిటీ మీకే ఇచ్చాను అంటూ జగపతిబాబుతో చెప్పడమే కాకుండా ఆయనకు క్షమాపణలు కూడా తెలియజేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. తాజాగా తన ప్రేమ గురించి చెబుతూ..” నేను ఆంథోనీ తట్టిల్ తో ప్రేమలో పడ్డాను. అయితే ఇంట్లో వాళ్ళు ఒప్పుకున్న తర్వాతే పెళ్లి చేసుకోవాలని అనుకున్నాము. 15 సంవత్సరాలు ఇద్దరం ఒకరికొకరు ఇష్టపడ్డాము. ఆరేళ్లు తను ఖతార్ లో ఉన్నాడు. నేను ఇండియాలో ఉన్నాను. అక్కడి నుంచి వచ్చాక ఇంట్లో మా ప్రేమ గురించి చెప్పాలనుకున్నాము. అయితే నాలుగేళ్ల క్రితమే మేము మా ఇంట్లో చెప్పడం జరిగింది. మా ప్రేమ గురించి చెప్పగానే మా నాన్న వెంటనే అంగీకరించారు. అయితే మా ఇంట్లో మా నాన్నకు చెప్పడం కంటే ముందే నా ప్రేమ గురించి మీకు చెప్పాను” అంటూ కీర్తి సురేష్ తెలిపింది. దీన్ని బట్టి చూస్తే తన ప్రేమ విషయాన్ని చెప్పడంలో తన తండ్రి కంటే జగపతిబాబుకే ఎక్కువ ప్రయారిటీ ఇచ్చింది కీర్తి సురేష్ అనే కామెంట్లు వ్యక్తం అవుతున్నాయి. ఇదే ఇంటర్వ్యూలో జగపతిబాబుకి క్షమాపణలు కూడా చెప్పింది కీర్తి సురేష్.



ఇండస్ట్రీలో చాలా తక్కువ మందికి మాత్రమే నా ప్రేమ గురించి తెలుసు. అలాంటి వారిలో మీరు కూడా ఒకరు అంటూ జగపతిబాబుతో చెప్పిన కీర్తి సురేష్ మాట్లాడుతూ..” పెళ్లి అయ్యేవరకు నా ప్రేమ గురించి ఎవరికీ చెప్పకూడదు అనుకున్నాను. అందుకే చాలా తక్కువ మందికి మాత్రమే చెప్పాను. ఇక నేను బాగా నమ్మిన వ్యక్తులలో మీరు కూడా ఒకరు కాబట్టే నా వ్యక్తిగత విషయాలను మీతో పంచుకున్నాను. కానీ పెళ్లికి పిలవలేకపోయాను.. నన్ను క్షమించండి” అంటూ కీర్తి సురేష్ తెలిపింది. ప్రస్తుతానికి కీర్తి సురేష్ చేసిన ఈ కామెంట్ లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇకపోతే సినీ ఇండస్ట్రీలో సూపర్ స్టార్ రజినీకాంత్ అంటే తనకు చాలా ఇష్టం అని.. ఆయన సినిమాలు వస్తే కాలేజ్ డుమ్మా కొట్టి మరీ సినిమా చూడడానికి వెళ్ళిపోయేదాన్ని అంటూ చెప్పుకొచ్చింది.

## మన శంకరవరప్రసాద్ గారు.. తెలుగు రాష్ట్రాల్లో బిజినెస్ ఎంత?

తెలుగు సినిమా దిగ్గజ హీరోస్ లో ఒకరైన మెగాస్టార్ చిరంజీవి హీరోగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రాబోతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినిమాపై, ఫ్యామిలీ ఆడియెన్స్ లో గట్టి అంచనాలు నెలకొన్నాయి. చిరంజీవిని పాత రోజుల్లోని ఎంటర్‌టైన్‌మెంట్ స్టైల్‌లో చూసే అవకాశం దొరకడంతో, ఈ సినిమా బాక్సాఫీస్‌కు తిరుగుండదని అందరూ భావిస్తున్నారు. ఈ అంచనాలతో పాటు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా థియేట్రికల్ హక్కుల కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం పట్ల మంచి బజ్ ఆల్రెడీ ఉంది. చిరంజీవిని మళ్లీ పక్కా ఎంటర్‌టైనర్‌గా చూసి చాలా కాలం కావడంతో, ఈ సినిమా ఫ్యామిలీ ఆడియెన్స్‌లో గట్టిగా వర్కౌట్ అవుతుందని చాలామంది నమ్ముతున్నారు. ఈ సినిమా సంక్రాంతి రేసులో గట్టిగానే ఉంటుంది అని చెప్పవచ్చు. ంఇందుకు తగ్గట్టుగానే, ఇప్పుడు ట్రేడ్ వర్గాల్లో ఒక ఆసక్తికరమైన బజ్ వినిపిస్తోంది. మేకర్స్ ఈ సినిమా థియేట్రికల్ హక్కులే ఏకంగా 100 కోట్లకి పైగానే కోట్ చేస్తున్నట్టు టాక్. అనిల్ రావిపూడి గత చిత్రం సంక్రాంతికి 270 కోట్ల గ్రాస్ సాధించిన నేపథ్యంలో, చిరంజీవి లాంటి స్టార్ హీరో సినిమాకు సొంత గడ్డపై 100 కోట్ల టార్గెట్ అనేది ఊహించిందే. అనిల్ రావిపూడి అంటేనే కామెడీ టైమింగ్ మాస్ ఎలివేషన్స్‌ను బ్యాలెన్స్ చేయగల సత్తా. అలాంటి అనిల్, చిరంజీవి ఎనర్జీని వాడుకుంటూ, ఈ సినిమాలో చాలానే సర్ప్రైజ్‌లు ప్లాన్ చేశారని టాక్. అలాగే వెంకటేష్ కూడా ఓ రోల్ లో కనిపించనున్నారు. దీంతో పండగ సీజన్‌లో ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు తిరుగుండదని నిర్మాతలు నమ్ముతున్నారు. అందుకే ఈ రూ.100 కోట్ల కోట్ అనేది ఒక సేఫ్ టార్గెట్ లాంటిదే. సినిమాకు ఏమాత్రం పాజిటివ్ టాక్ వచ్చినా, ఈ టార్గెట్‌ను ఈజీగా అధిగమించే ఛాన్స్ ఉంది. అందుకే డిస్ట్రిబ్యూటర్లు కూడా ఈ సినిమాపై భారీగా పెట్టుబడి పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. మొత్తానికి, 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా కేవలం ఒక రిలీజ్ మాత్రమే కాదు, చిరంజీవి కమ్‌బ్యాక్‌కు అనిల్ రావిపూడి మార్క్‌కు ఒక పెద్ద టెస్ట్‌గా నిలవనుంది. సంక్రాంతికి ఈ ఎంటర్‌టైనర్ ఎలాంటి వసూళ్లను సాధిస్తుందో చూడాలి.





## కాంతార చాప్టర్ 1.. లెక్క ఎంతవరకు వెళ్లొచ్చు?



'కాంతార చాప్టర్ 1' బాక్సాఫీస్ వద్ద సౌండ్ ఇంకాస్త గట్టిగానే పెంచుతోంది. రిలీజ్ అయ్యి వారాలు గడుస్తున్నా, ఈ సినిమా వీకెండ్ మానియా ఏమాత్రం తగ్గడం లేదు. నిన్నటితో మరో వీకెండ్ పూర్తయింది. కొత్త సినిమాలు వచ్చినా, రిషబ్ శెట్టి సినిమా ముందు అవి నిలబడలేకపోయాయి. డల్ అయినట్టు కనిపించిన కాంతార, శనివారం, ఆదివారం రోజుల్లో అనూహ్యంగా పుంజుకుని థియేటర్లను నింపేయడం ఇండస్ట్రీకి ఒక పెద్ద బూస్ట్.?వీకెండ్స్ లో 'కాంతార చాప్టర్ 1' చూపించిన దూకుడుకు, కొత్తగా రిలీజ్ అయిన 'శశివదనే', 'ఆరి', 'కానిస్టేబుల్', 'మటన్ సూప్' లాంటి సినిమాలు కనీస స్థాయిలో మెప్పించలేకపోవడమే కారణం. ఈ సినిమాలు ఫెయిల్ అవ్వడం కాంతారకు ఒక పెద్ద వరంలా మారింది. మరోవైపు, పవన్ కళ్యాణ్ ాఉకి డీసెంట్ ఆక్యుపెన్సీలు కనిపించినా, కాంతార అంత దూకుడుగా మాత్రం లేకపోవడం ఫిగర్స్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. కాంతార చాప్టర్ 1' పది రోజులు కూడా కాకుండానే ?500 కోట్ల గ్రాస్‌ను సునాయాసంగా దాటేసింది. ఈ జోరు చూస్తుంటే, ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం దీపావళికి ఈ సినిమా 700 కోట్ల మార్క్‌ను కూడా అందుకునే అవకాశం ఉంది. ట్రేడ్ అంచనా ప్రకారం, నిన్న ఒక్క రోజే సుమారు 55 కోట్ల దాకా గ్రాస్ వచ్చి ఉండొచ్చని తెలుస్తోంది. అయితే, హోంబాలే నుంచి అధికారిక నెంబర్లు రావడానికి కొంత టైమ్ పట్టే అవకాశం ఉంది. ఈ కలెక్షన్ల దూకుడు చూస్తుంటే, ఈ సినిమా ఇంకెన్ని రికార్డులు తిరగరాస్తుందో చూడాలి. ?వచ్చే వారం దీపావళి సందర్భంగా 'డూడ్', 'కే ర్యాంప్', 'తెలుసు కదా', 'మిత్రమండలి' లాంటి యూత్‌ఫుల్ మూవీస్ రిలీజ్ అవుతున్నాయి. ఈ కొత్త సినిమాల నేపథ్యంలో, 'కాంతార చాప్టర్ 1' కలెక్షన్లు కొంతవరకు తగ్గే అవకాశాలు లేకపోలేదు. ఈ సినిమాల్లో ఒకటి రెండు చిత్రాలకు పాజిటివ్ టాక్ వచ్చినా, అది కాంతార దూకుడుపై ప్రభావం చూపించే అవకాశం ఉంది. అందుకే, ఈ వీకెండ్ తర్వాత రిషబ్ శెట్టి సినిమా ఎంత స్టడీగా నిలబడుతుందో చూడాలిఓవర్సీస్‌లో బ్రేక్ ఈవెన్ కోసం 'కాంతార చాప్టర్ 1' ఇంకా పోరాడుతున్నప్పటికీ, ఇండియాలో మాత్రం సూపర్ బ్లాక్ బస్టర్గా నిలిచింది. ముఖ్యంగా హిందీలో ఈ సినిమాకు అనూహ్యమైన రెస్పాన్స్ వస్తోంది. అక్కడ వంద కోట్లు దాటుతుందని ఎవరూ ఊహించలేదు. అందుకే, రిషబ్ శెట్టి స్వయంగా ముంబై సింగల్ స్క్రీన్‌లకు వెళ్లి మరీ ఫ్యాన్స్‌ను పలకరిస్తున్నాడు. వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ, సినిమాపై మరింత హైప్‌ను క్రియేట్ చేస్తున్నాడు. ?మొత్తానికి, 'కాంతార చాప్టర్ 1' మరోసారి బాక్సాఫీస్‌ను కుమ్మేసిన మాట వాస్తవం. దీపావళికి కలిసొస్తే లెక్క 700 కోట్లు దాటే అవకాశం ఉంది. కన్నడ ఇండస్ట్రీలో ఐఉఈ 2 తరువాత అంతగా ఇంపాక్ట్ చూపిన సినిమాగా కాంతార నిలిచింది. ఇక చాప్టర్ 2కి ఇది మరింత బూస్ట్ ఇచ్చే అంశం.

## నవంబర్ 17వ తేదీ నుంచి అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాలు



తిరుపతి,అక్టోబర్14: తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ బ్రహ్మోత్సవాలు నవంబర్ 25వ తేదీతో ముగుస్తాయని తెలిపింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించింది. ఈ సందర్భంగా అమ్మవారి వాహన సేవలను ఏ రోజున ఏమిటనే విషయాన్ని ఈ సందర్భంగా వివరించింది. ఈ మేరకు టీటీడీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

## 30 శ్రీవారికి పుష్పయాగం

**29,30 తేదీల్లో ఆర్జిత సేవలు రద్దు**



తిరుమల,అక్టోబర్14: శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

**సంపన్నులను కలవర పెడుతున్న ధరలు**

**లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర**



హైదరాబాద్,అక్టోబర్14: సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది.

# ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలి

**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి.మరిస్వామి**

నందికొట్కూరు అక్టోబర్ 14:- ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ప్రకటించకుండా రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా కడప ఉక్కు పరిశ్రమ కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేసిన కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ రాయలసీమ లోని కర్నూలు జిల్లా పర్యటన రావడాన్ని వ్యతిరేకిస్తూ.ఃఏఖ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల పై స్థానిక ప్రైవేటు ట్యూషన్ స్కూలు నందు విద్యార్థులకు బోధించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు తీవ్ర అన్యాయం జరిగిందని ఎన్నికలకు సమయంలో అప్పటి బిజెపి ప్రభుత్వంలో ఉన్న వెంకయ్య నాయుడు తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఐదు సంవత్సరాల కాదు పది సంవత్సరాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అప్పుడు చంద్రబాబునాయుడు 10 సంవత్సరాలు కాదు 15 సంవత్సరాల ప్రత్యేక హోదా ఇవ్వాలని తెలిపారు.కానీ నేటి వరకు ఆ అంశాన్ని అమలుపరచకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ కి తీవ్ర అన్యాయంచేస్తున్నారని మండిపడ్డారు.2019 ఎన్నికలకు ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వాలి విభజన హామీలు అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యులతో రాజీనామా చేయించి ఢిల్లీలో ధర్మ పోరాట దీక్షలు ప్రత్యేక హోదా విషయంలో చేశారు.నేడు డబులు ఇంజన్ సర్కార్ అంటూ కింద మన ప్రభుత్వమే పైన మన ప్రభుత్వమే అని చెప్తున్నా చంద్రబాబునాయుడు ఎందుకు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా విషయంలో మాట్లాడడం లేదని మండిపడ్డారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ మరియు బీహార్ కి సంబంధించిన రెండు రాష్ట్రాల వల్ల కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికైనా మన రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా విషయాన్ని గట్టిగా నరేంద్ర మోడీ దగ్గర అడిగి తీసుకురావాలని డిమాండ్ చేశారు..ఈనెల 16వ తేదీన రాయలసీమ జిల్లాలోని కర్నూలుకు నరేంద్ర మోడీ పర్యటనకు రావడానికి ఖఊాజ గా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక



ప్యాకేజీ ఇచ్చిన తర్వాత రాష్ట్రంలో అడుగు పెట్టాలని తెలిపారు.కడపలోని ఉక్కు పరిశ్రమ ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ కేవలం శంకుస్థాపనలకే పరిమితమైంది తప్ప అది పూర్తయిన పాపనా పోలేదని మండిపడ్డారు..తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న వైయస్సార్ ప్రభుత్వం రెండు ప్రభుత్వాలు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఒక్క మాట కూడా మాట్లాడకుండా రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక హోదా విషయంలో కానీ మరే విషయాలలో అయినా కానీ నరేంద్ర మోడీకి వత్తాసు పలుకుతున్నారు.ప్రధాన ఉదాహరణ మొన్న జరిగినటువంటి ఉపరాష్ట్రపతి ఎన్నికలలో 2 పార్టీలకు సంబంధించిన ఎంపీలు ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నటువంటి వారికి ఓటు వేయడమే ఉదాహరణని పేర్కొన్నారు..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటిస్తే రాష్ట్రం బాగుపడడానికి అవకాశం ఉంటుంది.ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు నిరుద్యోగులకు సంవత్సరానికి కోటి ఉద్యోగాలు రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమ ప్రకటించిన తర్వాత రాష్ట్రంలో నరేంద్ర మోడీ అడుగు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు జేబీవుల్లా,డివిజన్ సహాయ కార్యదర్శి శివ ఖలీల్ పాల్గొన్నారు.

# ఒక్క గ్రామం నుంచి 200 కుటుంబాలు..

**ఊళ్లకు ఊళ్లు వీడుతున్న పల్లె జనం...**

**కర్నూలు జిల్లాలో తీవ్ర రూపం దాల్చిన వలసలు..**

**చింతకుంట గ్రామం నుంచి ఒక్కరోజే 200 కుటుంబాలు ఖాళీ**

**అధిక వర్షాలతో పత్తి పంటకు తీవ్ర నష్టం, పల్లెల్లో ఉపాధి కరువు**

**స్థానికంగా కూలీ గిట్టుబాటు కాకపోవడంతో పొరుగు ప్రాంతాలకు జనం**

**గుంటూరు, తెలంగాణలో అధిక కూలీ ఆశతో కుటుంబాల తరలింపు..**

**ఆరెకరాల భూమి ఉన్న రైతులు సైతం వలసబాట.**

.2025 అక్టోబర్ 14 కర్నూలు జిల్లాలోని సీమలు ఖాళీ అవుతున్నాయి. పనుల్లేక, పండిన పంటకు గిట్టుబాటు ధర రాక జనం పొట్ట చేతబట్టుకుని పొరుగు ప్రాంతాలకు వలస వెళ్తున్నారు. వలసల తీవ్రత ఎంతలా ఉందంటే, కోసిగి మండలం చింతకుంట గ్రామం నుంచి ఒక్కరోజులోనే 200కు పైగా కుటుంబాలు ఊరు విడిచి వెళ్లాయి. వారిలో 25 మంది పాఠశాల విద్యార్థులు కూడా ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. కేవలం చింతకుంటలోనే కాక, జిల్లాలోని అనేక గ్రామాలు నేడు ఇదే దయనీయ స్థితిలో ఉన్నాయి.పెట్టుబడి రాక.. పెరిగిన వలసఈ ఏడాది జిల్లాలో 5.62 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేసినా, అధిక వర్షాల కారణంగా పంట పూర్తిగా దెబ్బతింది. కాయలు చెట్టుపైనే కుళ్లిపోయి, మొలకలు రావడంతో రైతులు ఎకరాకు నాలుగైదు క్వింటాళ్ల దిగుబడిని కోల్పోయారు. స్థానికంగా పత్తి తీతకు వెళ్లినా రోజుకు రూ. 300-400 మించి కూలీ రావడం లేదు. మరోవైపు, ఆరు నెలలుగా ఉపాధి హామీ పథకం డబ్బులు కూడా అందకపోవడంతో పేదలకు పూట గడవడం కష్టంగా మారింది.ఇదే సమయంలో తెలంగాణలోని మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాలతో పాటు ఏపీలోని గుంటూరులో కిలో పత్తి తీస్తే రూ. 15 నుంచి రూ. 18 వరకు కూలీ లభిస్తోంది. దీంతో దంపతులిద్దరూ కష్టపడితే రోజుకు రూ. 1,500 వరకు, పిల్లలు కూడా తోడైతే రూ. 2,500 వరకు సంపాదించే అవకాశం ఉంది. ఈ లెక్కన నెలకు రూ. 50 వేలకు పైగా ఆదాయం వస్తుండటంతో కుటుంబాలతో సహా అక్కడికి తరలిపోతున్నారు. గుంటూరులో పత్తి పనులు ముగియగానే మిరప కోతలు మొదలవడంతో దాదాపు నాలుగైదు నెలల పాటు ఉపాధి లభిస్తుందని వలస కూలీలు చెబుతున్నారు.ఆస్తి ఉన్నా తీరని కష్టాలుచింతకుంటకు చెందిన పుసులు యల్లప్ప, పద్మ దంపతుల కథ ఈ వలసల వెనుక ఉన్న విషాదాన్ని తెలియజేస్తుంది. వారికి ఆరెకరాల పొలం ఉన్నప్పటికీ, రూ. 4 లక్షలకు పైగా అప్పు చేసి పత్తి, ఉల్లి సాగు చేశారు. ధరలు లేక ఉల్లిని పొలంలోనే వదిలేయగా, వర్షాలకు పత్తి పంట నాశనమైంది. చేసిన అప్పులు తీర్చే దారిలేక, బడికెళ్లే ఇద్దరు పిల్లలను తీసుకుని వికారాబాద్‌కు వలస వెళ్తున్నానని యల్లప్ప తన ఆవేదన వ్యక్తం చేశారు.మంత్రాలయం, ఎమ్మిగనూరు, ఆదోని వంటి నియోజకవర్గాల నుంచి ఇప్పటికే పదివేల కుటుంబాలు వలస వెళ్లినట్లు అనధికారిక అంచనా. పశ్చిమ కర్నూలు వలసలకు అడ్డుకట్ట వేయాలంటే వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే ఏకైక మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై దృష్టి సారిస్తేనే ఈ ప్రాంత ప్రజల తలరాతలు మారతాయని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.



## బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త..

**నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దే..**


**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**

విజయవాడ,అక్టోబర్14:బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని భవానిపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున కొనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతో పాటు అనుమత్తులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గతం లో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భంలో భద్రతాపరమైన లోపాల వలన అగ్నిప్రమాదం సంభవించిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు.బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోదక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరపాలని అదే సమయంలో అని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విక్రయదారులకు సూచించారు.



## వైసీపీ తప్పుడు ప్రచారంపై ఏపీ పోలీసుల యాక్షన్

తిరుపతి, అక్టోబరు14 : సోషల్ మీడియా )లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పైన, ఎక్సైజ్ అధికారులపైన వైసీపీ సభ్యులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ సీఐ మండవల్లి రామచంద్ర ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు తిరుపతి ఈస్ట్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి తెలిపారు. ఇవాళ(మంగళవారం) మీడియాతో ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి మాట్లాడారు. ఎక్సైజ్ సీఐ మండవల్లి రామచంద్ర ఫిర్యాదుపై ప్రాథమిక విచారణ జరిపామని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా సమాచారాన్ని సేకరించి, ఆధారాలను పరిశీలించామని వెల్లడించారు ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి.విక్టరీ వైన్స్, కపిలతీర్థం వద్ద ఒక వ్యక్తి మద్యం తాగి పడిపోతే అది కల్తీమద్యంతో అని వైసీపీ సోషల్ మీడియా పేజీలో తప్పుడు ప్రచారం చేశారని వెల్లడించారు. వైసీపీ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో అటు ఏపీ ప్రభుత్వానికి, ఇటు ఎక్సైజ్ శాఖకు చెడ్డపేరు తీసుకువచ్చారని ఫైర్ అయ్యారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం పీఏ చంద్రశేఖర్ వెంకటేష్ ం1గా, వైసీపీ సోషల్ మీడియా సభ్యుడు బృంగి నవీన్ ం2గా గుర్తించామని తెలిపారు. చంద్రశేఖర్ వెంకటేష్ వీడియో తీస్తే, దాన్ని సోషల్ మీడియాలో బృంగి నవీన్ వైరల్ చేశాడని చెప్పుకొచ్చారు ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి.నిన్న(సోమవారం) రాత్రి వీరిద్దరిని అరెస్ట్ చేశామని వివరించారు. తమ వద్ద డిజిటల్ ఏవిడెన్స్ ఉన్నాయని .. వాటి ఆధారంగా విచారణ జరిపి, అరెస్ట్ చేశామని వెల్లడించారు. సోషల్ మీడియాలో ఏమైనా పెట్టొచ్చని అనుకుంటే పొరబాటు అని... వాస్తవాలను వక్రీకరించి చూపితే, అలాంటి వారిపై విచారణ జరిపి, కటకటాల్లోకి పంపుతామని హెచ్చరించారు. భావప్రకటనకు తాము అడ్డుకోబోమని.. ఆ ముసుగులో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి హెచ్చరించారు.



# ఇంటర్ విద్యార్థి మిస్సింగ్ కలకలం

## మిలటరీ ఆఫీసర్ గా తిరిగి వస్తానని లేఖ.

బోధన్(విజయసారథి):బోధన్ పట్టణంలో మెదక్ జిల్లాకు చెందిన అర్జున్ విజేత జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు అయితే సోమవారం మధ్యాహ్నం హాస్టల్ నుండి బయటకు వెళ్ళిన విద్యార్థి తిరిగి రాలేదు. కాగా ఆ విద్యార్థి ఒక లేఖ రాసి తన స్నేహితునికి ఇచ్చి తన తల్లిదండ్రులకు మాత్రమే అందించాలని చెప్పినట్లు తెలియ వచ్చింది. ఆ లేఖ లో నేను సైనిక శిక్షణ కోసం వెళు తున్నానని ఐదు సంవత్సరాల తర్వాత మిలటరీ ఆఫీసర్ గా తిరిగి వస్తానని స్నేహితుడికి లేఖ ఇచ్చి వెళ్లినట్టు తెలియ వచ్చినీది. అయితే ఆ విద్యార్థి బోధన్ బస్టాండ్ నుండి



మహారాష్ట్ర నాందేడ్ వైపు వెళ్లినట్లు సి సి ఫుటేజ్ విజువల్స్ లో బయటపడింది. విద్యార్థి తండ్రి సాగర్ గారి ఫిర్యాదు మేరకు బోధన్ పట్టణ పోలీసులు అన్ని కోణాల్లో విచారణజరుగుపుతున్నట్లు ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ పేర్కొన్నారు.

# క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి కొనుగోలు చేయండి.

నందికొట్కూరు అక్టోబర్ 14:-నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మద్యం బాటిల్ పై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ను కొనుగోలు చేసుకోవాలి. వినియోగదారులు



మద్యం కొనుగోలు చేసేటపుడు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని కొనే ప్రతి బాటిల్ పై గల క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసుకుంటే తయారైన కంపెనీ పేరు తయారు చేయబడిన తేదీ,కంపెనీ,ఎమ్ ఆర్ పి చూసుకొని కొనుగోలు చేయవలసిందిగా నందికొట్కూరు ఎక్సైజ్ శాఖ సిఐ రామాంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులు బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసుకొని కొనుగోలు చేయవలసిందిగా అన్నారు. కాబట్టి ఎమ్మార్పీ ధరకన్నా భార్ యాజమాన్యం వసూలు చేస్తే మద్యం సేపు యాజమాన్యం అధికంగా డబ్బులు వసూలు చేస్తే టోల్ ఫ్రీ నంబర్ 14405 సి.ఐ నందికొట్కూరు వారి నెంబర్ 9440992576,ఎస్.ఐ జాఫ్రుల్ల నంబర్ 9440052892 మరియు ఎస్.ఐ శ్రీనివాసులు నంబర్ 9885457639 లకు కాల్ చేయవలసినదిగా మీడియా సమక్షంలో తెలియజేశారు.

# సబ్సిడీ పై పప్పు సెనగ పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త



నందికొట్కూరు అక్టోబర్ 14:-నందికొట్కూర్ నియోజకవర్గ స్థాయిలో సబ్సిడీ పై పప్పు సెనగ పంపిణీ మంగళవారం అల్లూరులోని రైతు సేవ కేంద్రం యందు నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ప్రారంభించి ఆయన చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానీద్ర సురేంద్ర నాథ్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ హరి సర్వోత్తమ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నందికొట్కూరు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరిష్ , నియోజకవర్గం లోని మండల వ్యవసాయ అధికారులు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది మరియు రైతు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన గ్రామీణ విద్యార్థులు...

.2025 అక్టోబర్ 14 ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోనీ కోటెకల్ గ్రామం నుంచి రాష్ట్రస్థాయికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు వివరాల్లోకి వెళ్తే ఇటీవల కర్నూలు లో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కోటేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వీరేంద్ర ఖో ఖో లో ,దీపిక కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని మునుముందు రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది పాఠశాలకు మరియు, గ్రామం కు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి తెలియజేశారు అలాగే విద్యార్థులు రాష్ట్రస్థాయి లో ఎంపిక కావడానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్లు, విజయకుమారి, గంగాధర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎం సి చైర్మన్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# ప్రతి ఇంట వ్యాపారవేత్తలు కావాలి

విశాఖపట్నం(విజయసారథి):మారికవలస రాజీవ్ గృహకల్ప జీవీఎంసీ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నటువంటి ఎంఎస్ఎంఈ రాంప్ ఎంటర్ ప్రైజెస్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో ఈరోజు ప్రాజెక్టు ఇన్చార్జి అరుణ్ కుమార్ శిక్షణా కేంద్రాన్ని దర్శించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జి గురునాథరావు వార్డ్ వెల్ఫేర్ డిజిటల్ సెక్రటరీ పి సాయి కుమార్ అడ్మిన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రైజ్ కార్యక్రమము ప్రతి ఒక్క ఇంట్లో వ్యాపారవేత్తలు పారిశ్రామికవేత్తలుగా మారినప్పుడే నిరుద్యోగ సమస్య నుండి ఆర్థిక స్వలంబం నుండి చైతన్యవంతులు




కాగలరని యువత యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఈడీ సర్టిఫికెట్ సబ్సిడీ లోన్స్ కి అర్హులు కాగలరని తెలియజేశారు థ్రెడ్జిట్ ఐటి ప్రతి ఒక్కరికి కూడా మెటీరియల్ అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రైనర్ సామ్యూలు ప్రవీణ్ ప్రెస్ ఐటీ ప్రతినిధులు అహరోల్ రాజ్ అరుణోదయ ఎన్జీవో ప్రతినిధులు అహరోన్ రాజ్ ఏలియో జక్కయ్య జోసెఫ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేష్ నాయుడు

## ఉమ్మడి జిల్లాలోని నీటిపారు శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి



నందికొట్కూరు అక్టోబర్ 14:-రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు మంగళవారం కలిసి శాలువాతో సన్మానించారు. ఈనెల 16వ తేదీన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్నూలు కు వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఏర్పాట్లను పరిశీలించేందుకు మంగళవారం వచ్చిన మంత్రి ని స్థానిక స్టేట్ గెస్ట్ హౌస్ లో సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తలముడిపి మహేష్ నాయుడు కలిసి మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో పెండింగ్ లో ఉన్నటువంటి తమ శాఖ ఆధ్వర్యంలో పరిష్కరించాలని ఆయన కోరారు. శ్రీశైలం నీటి ముంపు పునరా వాస గ్రామాల్లో ని నిరుద్యోగులకు జీవో 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని ఆయన మంత్రిని కోరారు. ఇందుకు స్పందించిన మంత్రి 98 జీవో నిరుద్యోగులకు త్వరలోనే ఫైనాన్షియల్ అప్రూవల్ చేయించి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మహేష్ నాయుడు తో పాటు టిడిపి నాయకులు రుద్రవరం మాజీ సర్పంచ్ రామసుబ్బయ్య మల్లికార్జున,రషీద్, బిందుమాధవ్,తిమ్మన్న, శ్రీశైలం నీటిమొంపు నిరుద్యోగ సంఘం నాయకులు నెహ్రు నగర్ జయన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే..గిత్త..!

నందికొట్కూరు అక్టోబర్ 14:-కూటమి ప్రభుత్వం తక్కువ ధరకు పేదవాడు కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్కీమ్ అన్న క్యాంటీన్.ఎమ్మెల్యే జయసూర్య అన్న తనిఖీ చేశారు. నందికొట్కూరు జై కిసాన్ పార్క్ పక్కన ఉన్న అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. అన్న క్యాంటీన్లో మంగళవారం మధ్యాహ్నం భోజనం చేశారు. ఆహారా నాణ్యతను స్వయంగా తిని తెలుసుకున్నారు. ఎమ్మెల్యే తనిఖీ తర్వాత సంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే అన్న క్యాంటీన్ లో ఆహారం చాలా బాగుందని ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. అన్నా క్యాంటీన్ రిజిస్టర్ తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. క్యాంటీన్ సిబ్బందికి జీతాలు సకాలంలో అందుతున్నాయా లేదా,వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ కు అల్పాహారం కోసం వచ్చిన వారితో మాట్లాడి..ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకున్న నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం



లభించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఒఅన్న క్యాంటీన్ పథకం చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11 సెప్టెంబర్ 2018న ప్రారంభించిన సబ్సిడీ ఆహార సేవ కార్యక్రమం అన్న క్యాంటీ. 1983లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కిలోకు రూ.2 చొప్పున సబ్సిడీ బియర్ని ప్రవేశపెట్టారు. దాంతో ఆయన తీసుకున్న కార్యక్రమానికి కొనసాగింపుగా..చంద్రబాబు ప్రభుత్వం అన్న క్యాంటీన్ స్కీమ్ మొదలు పెట్టింది.? 5 సబ్సిడీ రేటుతో భోజనం అందిస్తున్నారు.గత వైసిపి ప్రభుత్వం హయంలో అన్న క్యాంటీన్లను బంద్ చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, బిజెపి జనసేనల కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక స్కీము మళ్ళీ అందుబాటులోకి తెచ్చారు. ఆగస్టు 15,2024న అన్నా క్యాంటీన్లను పునరుద్దించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని,సొసైటీ చైర్మన్ ముర్తుజావలి,కౌన్సిలర్స్ భాస్కర్ రెడ్డి,జాకీర్ హుస్సేన్,దేశెట్టి సుమలత,ధర్మారెడ్డి,టీడీపీ నాయకులు నిమ్మకాయల మోహన్,వడ్డే శీను,సురేంద్ర,రజని కుమార్ రెడ్డి,కళాకర్,పాణ్యం వేణుగోపాల్,రాజు,బ్రహ్మయ్య,శాలి భాష తదిరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి పై ఉంది

## ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతున్న ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్

## శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కడప డివిజన్ అధికారులు

ఎమ్మిగనూరు : అక్టోబర్ 14 ప్రతి వ్యక్తికి జీవిత బీమా అందించాల్సిన బాధ్యత ఎల్ఐసి పై ఉందని అది ప్రతి ఎల్ఐసి ఏజెంట్ బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని ఎల్ఐసి కడప డివిజన్ సీనియర్ మేనేజర్ జీకే ఆర్ వి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం నందు ఎల్ఐసి ఏజెంట్ల విస్తృత సమావేశం నిర్వహించారు ఈ సమావేశం బ్రాంచ్ మేనేజర్ పులి నాయక్ అధ్యక్షతన నిర్వహించబడింది. మొదటగా ఎమ్మిగనూరు ఎల్ఐసి బ్రాంచ్ 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అత్యధిక పాలసీలు, అత్యధిక ప్రీమియం చేసిన ఏజెంట్ల పేర్లతో కూడిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి లో పెట్టే ప్రతి పైసా సురక్షితమైనదని అన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. లాంగ్ టైం పాలసీలు షార్ట్ టర్మ్ పాలసీలు షేర్ మార్కె

# మోదీ సభను విజయవంతం చేయండి.:ఎంపీడీవో నూర్జహాన్




మంత్రాలయం(విజయసారథి):కర్నూలు జిల్లాలో ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని మంత్రాలయం ఎంపీడీవో నూర్జహాన్ సూచించారు. మంగళవారం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల అధికారులతో మాట్లాడుతూ 17 బస్సులు కేటాయించామని, ఉదయం 11 గంటలలోపు సభా ప్రాంగణానికి చేరుకోవాలని ఆదేశించారు. మహిళలు, పురుషులకు వేర్వేరు బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# సమస్యలతో సతమతమవుతున్న చెట్నేహళ్లి పాఠశాల



.మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం మండలం చెట్నిహళ్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మౌలిక సదుపాయాల లేమితో సతమతమవుతున్నారు. అవసరమైన తరగతి గదులు లేక ఇరుకు గదుల్లోనే బోధన సాగుతోందని హెచ్ఎం సుజాత తెలిపారు. వంటగది పూర్తిగా శిథిలావస్థలో ఉండటంతో వంట నిర్వాహకులు భయంతో వంట చేస్తున్నారు. ఆర్ఓ ప్లాంట్ కూడా పనిచేయక మూలన పడిపోయిందన్నారు. పాఠశాలకు గోడ నిర్మిస్తే సురక్షిత వాతావరణం ఏర్పడుతుందని ఉపాధ్యాయులు కోరారు.

# శ్రీ మఠంలో గోపాలపురం ఎమ్మెల్యే



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మంగళవారం వచ్చారు. ఆయనకు శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. ఆయన ముందుగా గ్రామ దేవతకు శేష కుంకుమార్చన నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి, ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి ఉన్నారు.


# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక.



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర నరసింహ రాజు తెలిపారు. కర్నూలు పట్టణంలో మొన్న జరిగిన జిల్లా స్థాయి ఫుట్ బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. నందిని శాంతి కాజా రాధమ్మ శైలజ రామనాయుడు రాజశేఖర్ ఎంపికైన విద్యార్థులను ఇన్చార్జి హెచ్ఎం విఠోబారావు అభినందించారు.

# నిజామాబాద్ విజయ సారథి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నిజామాబాద్(విజయసారథి): మంగళవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి, లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో డబ్బులు తీసుకోకుండా ఓట్లు వేయాలని ఒకవేళ డబ్బులు తీసుకుంటే పనులు చేయలేరని ప్రజలను ఉద్దేశించి హితావు పలికారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే



సుదర్శన్ రెడ్డి, గడుగు గంగాధర్, శరత్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P,
PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com